జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

శుక్రవారం, డిసెంబర్ 26, 2025 — పేజీలు: 7





## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న న్యాయమూర్తి



2 లో

# ప్రతి పల్లె.. ఆదర్శం కావాలి






- -సర్పంచి స్వగ్రామంలోనే ఉండాలి.
- -గ్రామసభకుజవాబుదారిగ్రామపంచాయతీ
- -ప్రజాప్రతినిధుల కరదీపికలో దిశానిర్దేశం
- -గ్రామ పంచాయతీ ప్రజలకు అత్యంత చేరువుగా ఉండే వ్యవస్థ
- -ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం
- -సుపరిపాలన కోసం అవసరమైన ప్రణాళికలు
- -తయారీ వాటి అమలుకు పంచాయతీలు కృషి చేయాలి
- -ఇటీవలే గ్రామాల్లో నూతన పాలక వర్గాలు కొలువుతీరాయి

**కొల్లాపూర్ డిసెంబర్ 25 ప్రజాజ్యోతి**

ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు గ్రామాలలో చేయవలసిన పనులునేపథ్యంలో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018 నుంచి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని గ్రామీణాభివృద్ధి సంస్థ(టీజీఐఆర్డీ) కరదీపిక రూపొందించింది సర్పంచులు ఉప సర్పంచులు పౌరుల బాధ్యతలను గుర్తుచేసిన కరదీపికను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల విడుదల చేశారు అందులో ఏం ఉందంటే. ఉప సర్పంచి వార్డు సభ్యుల విధులుసర్పంచి 15 రోజులు గ్రామ పంచాయతీ పరిధి దాటి వెళ్లినప్పుడు

- మిగతా 2లో..

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి జూపల్లి

- -క్రిస్మస్ వేడుకల్లో బైబుల్ పుస్తకాన్ని
- -చిన్నారుల మధ్యన కూర్చొని చదివిన మంత్రి జూపల్లి
- -యేసయ్యకు మరణము లేదు ఆయన సిలువ ప్రజలకు రక్షణ
- -మరియమ్మ వారసుడు యేసయ్య హాలేలుయ

బైబిల్ పుస్తకమే ప్రజలను ప్రపంచాన్ని రక్షిస్తుంది

2 లో



# డీటీసీపీ పేరుతో మోసం




- -వెంచర్ నిర్వాహకుల పై ప్రజల ఆగ్రహం??
- -పేపర్లలో పర్మిషన్ నేలమీద నిబంధనల ఉల్లంఘనలు!
- -అధికారులను 'మేనేజ్' చేసి మూడ అనుమతులు
- -రైల్వే ఎన్‌ఓసీ లేకుండానే అనుమతులు
- -విచారణకు ప్రజల డిమాండ్

**జడ్చర్ల, డిసెంబర్ 25, ప్రజా జ్యోతి**

డిటిసిపి లేఅవుట్ అనుమతులు ఉన్నాయనే ప్రచారంతో అమాయక కొనుగోలుదారులను మోసం చేస్తున్నారని కొందరు వెంచర్ నిర్వాహకులపై స్థానిక ప్రజలు తీవ్ర ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఆకర్షణీయ బ్రోచర్లు, ప్రకటనలు, మధుర హామీలతో ప్రజల కష్టపడి సంపాదించిన సొమ్ముపై కన్నేసి, "డిటిసిపి లేఅవుట్ ం లీగల్, సేఫ్" అంటూ నమ్మబలుకుతూ ప్లాట్లు అమ్ముతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కానీ అసలు ప్రశ్న మాత్రం ఒక్కటే ం ఈ లేఅవుట్లకు వచ్చిన అనుమతులు

- మిగతా 2లో..

# ప్రతి పల్లె ఆదర్శం కావాలి

సస్పెన్షన్‌లో ఉన్నప్పుడు ఆ బాధ్యతలను ఉప సర్పంచి నిర్వహిస్తారు సర్పంచి పదవి ఖాళీ అయిన సందర్భంలో మళ్లీ ఎన్నికలు జరిగే వరకు తాత్కాలిక సర్పంచిగా ఉంటారు.గ్రామ పంచాయతీ నిధుల వినియోగంపై ఖర్చు చేసే చెక్కులపై సర్పంచితో కలిసి ఉమ్మడిగా సంతకం చేస్తారు పంచాయతీ సమావేశాల్లో తీర్మానాలను ప్రవేశపెట్టడానికి వార్డు సభ్యులకు అధికారం ఉంటుంది గ్రామ పంచాయతీ రికార్డులను వారు పరిశీలించవచ్చు ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తే తమ హోదాను దుర్వినియోగం చేస్తే సస్పెండ్ చేసే అధికారం కలెక్టర్కు ఉంటుంది వార్డు సభ్యులను ఆరు నెలలపాటు సస్పెండ్ చేయవచ్చు ఈ సస్పెన్షన్‌ను కమిషనర్ మరో ఆరు నెలలు పొడిగించవచ్చు సర్పంచి ఉప సర్పంచి ఇద్దరూ పదిహేను రోజుల కంటే ఎక్కువ సమయం పంచాయతీ పరిధిలో అందుబాటులో లేని పరిస్థితుల్లో ఒక వార్డు సభ్యునికి సర్పంచి అధికారాన్ని జిల్లా కలెక్టర్ ఇస్తారు.పంచాయతీ కార్యదర్శులు గ్రామసభ సమావేశాలు నిర్వహించడం పారిశుద్ధ్యం మొక్కల పెంపకం రికార్డులు ఎకౌంట్ల నిర్వహణ తీర్మానాల అమలు విషయ సేకరణ తదితర విధులు నిర్వర్తించాలి.చట్టంలోని 52.1 సెక్షన్ పంచాయతీల ప్రధాన విధులను నిర్వచించింది 100% మరుగుదొడ్ల నిర్మాణం మురుగునీటి కాలువలు చెత్త నిర్వహణ ప్రతి ఇంటి ప్రాంగణంలో కనీసం ఆరు మొక్కలు నాటడం వాటి సంరక్షణ వీధి దీపాల నిర్వహణ విద్యుత్తు బిల్లుల సక్రమ చెల్లింపు ఆస్తి పన్నులు ఇతర ఆదాయాల వసూలు జనన మరణాలు వివాహాల నమోదు.పన్నులు ఇతర ఆదాయాల సేకరణ పంచాయతీకి సంబంధించిన ఆస్తుల రోడ్లు భవనాలు శ్మశాన వాటికలు మొదలైనవి నిర్వహణ సంరక్షణ గ్రామంలో లేఅవుట్లు ఇళ్ల నిర్మాణాలకు నిబంధనల ప్రకారం అనుమతుల మంజూరు ప్రజల ఉపయోగం కోసం సామూహిక మరుగుదొడ్లను నిర్మించడం నిర్వహించడం.విద్యుత్తు సరఫరా వ్యవస్థను నిర్మించడంతో పాటు దానిసక్రమ నిర్వహణ పునరుత్పాదక ఇంధన వ్యవస్థ ఏర్పాటు ట్రాఫిక్ నియంత్రణ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు బాల్య వివాహాలు వరకట్నం లాంటి సామాజిక దురాచారాలపై ప్రజల్లో అవగాహన వృద్ధులు దివ్యాంగులు అనాథల క్షేమం కోసం చర్యలు పంచాయతీల ప్రధాన బాధ్యత.పదవీవిరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులు వయోవృద్ధులు దాతలు గ్రామ సంఘాల అధ్యక్షులుగా ఎన్నికైన వారు గ్రామ పంచాయతీలో ఓటు హక్కు లేకుండా కోఆప్షన్ సభ్యులుగా ఉండవచ్చు.

గ్రామసభలు గ్రామంలో ఓటు హక్కుగల వారంతా గ్రామసభ సభ్యులే రెండు నెలలకు ఒకసారి చొప్పున ఏడాదిలో ఆరుసార్లు గ్రామసభలు జరగాలి నిర్ణయాలు తీసుకునేందుకు కోరం ఉండాలి వార్షిక ఆడిట్ నివేదిక గ్రామ నిర్వహణ నివేదికలు గ్రామసభకు సమర్పించాలి గ్రామసభ 24 అంశాలను సమీక్షిస్తుంది.స్థాయీ సంఘాలు గ్రామపంచాయతీలో నాలుగు స్థాయీ సంఘాలుస్టాండింగ్ కమిటీలు ఉంటాయి పారిశుద్ధ్యం వీధిదీపాలు మొక్కల పెంపకం ఇతర పనులను సమీక్షిస్తాయి ఆయా విభాగాలలో నిపుణులను సంఘాల్లో సభ్యులుగా చేర్చుకోవచ్చు

**సర్పంచి బాధ్యతలు**

సర్పంచి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామంలోనే ఉండాలి అప్పుడే గ్రామ పంచాయతీ సమర్థంగా పనిచేస్తుంది గ్రామపాలనపై ఆయనకు పర్యవేక్షణ ఉంటుంది పనుల విషయంలో పంచాయతీ తీర్మానాలకు లోబడి విధులు నిర్వహించాలి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను రూపొందించి.అందుకనుగుణంగా కార్యక్రమాలను అమలు చేయాలి గ్రామసభలను నిర్ణీత కాలవ్యవధిలో నిర్వహించాలి పారిశుద్ధ్యం సక్రమంగా ఉండేలా చూడాలి పంచాయతీ కార్యదర్శి విధులను పర్యవేక్షించాలి ప్రభుత్వం ఆయా సమయాల్లో నిర్దేశించిన పరిమితి మేరకు సంచిత.కాంటింజెన్సీ నిధి నుంచి ఖర్చులకు అనుమతివ్వాలి ప్రతి ఏటా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలలో నాటిన మొక్కలలో కనీసం 85% బతికి ఉండేలా చూడాలి.ఓ

దారితప్పితే వేటు సర్పంచి తన అధికారాలు గ్రామ పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసినప్పుడు ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించినప్పుడు గ్రామసభలు నిర్వహించనప్పుడు, పంచాయతీ ఖాతాలను చట్టప్రకారం ఆడిట్ చేయించడంలో విఫలమైనప్పుడు తన విధులను నిర్వర్తించలేని స్థితిలో ఉన్నప్పుడు అసమర్థతతో పంచాయతీ కార్యకలాపాలు గ్రామాభివృద్ధిని కుంటుపరుస్తున్నప్పుడు సర్పంచులను తొలగించే అధికారం కలెక్టర్‌కు ఉంటుంది తొలగించే ముందు నోటీసు ఇస్తారు తొలగించిన తర్వాత ఆరేళ్లపాటు ఎన్నికలలో పోటీ చేయడానికిజె అనర్హులవుతారు నెల రోజుల్లోపు గ్రామ పంచాయతీ ట్రైబ్యునల్‌లో సర్పంచి అప్పీలు చేసుకోవచ్చు.

# డిటిసిపి పేరుతో మోసం

నిజంగా నిబంధనలకు అనుగుణంగా పొందబడ్డాయా? లేక అధికారులను మేనేజ్ చేసి, మూడ అనుమతులు తెచ్చుకుని కాగితాలపైనే చట్టబద్ధతను చూపిస్తున్నారా? అని ప్రజలు నిలదీస్తున్నారు. ప్రభావశీల బడా నేతల అండతో, కొందరు రియల్టర్లు కలిసి అధికారులకు ఎంగిలి డబ్బులు చెల్లించి పర్మిషన్లు తెచ్చుకుంటున్నారన్న ఆరోపణలు ప్రజల్లో కలకలం రేపుతున్నాయి. పత్రాలపై లేఅవుట్, నేలమీద మాత్రం నిబంధనలు కనిపించకపోవడం ప్రజల్లో మరింత అనుమానాలకు తావిస్తోంది. రోడ్లు, డ్రైనేజీ, ఓపెన్ స్పేస్‌లు, కమ్యూనిటీ సౌకర్యాలు, పార్కులు ౧ అన్నీ లేఅవుట్ ప్లాన్‌లో మాత్రమే ఉండి, గ్రౌండ్‌లో అమలుకావడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే రాజాపుర మండలం ముదిరెడ్డిపల్లి శివారులోని సర్వే నంబర్లు 582, 584, 585లో ఏర్పాటు చేసిన శతాబ్ది ప్రాజెక్ట్ డెవలపర్స్ వెంచర్ చుట్టూ కూడా వివాదం చెలరేగుతోంది. ఈ వెంచర్‌కు అనుమతులు తెచ్చుకునే ప్రక్రియలో అధికారులను మేనేజ్ చేసి, ఎఫ్ టి ఎల్ పరిధి సైతం నిబంధనలకు విరుద్ధంగానే జరిగిందని, సౌత్ సెంట్రల్ రైల్వే డిపార్ట్మెంట్ నుంచి ఎలాంటి ఎన్‌ఓసీ తీసుకోకుండానే పర్మిషన్ తెచ్చుకున్నారన్న ఆరోపణలు స్థానిక ప్రజల నుంచి తీవ్రంగా వినిపిస్తున్నాయి. రైల్వే పరిమితులకు దగ్గరగా ఉన్న ప్రాంతంలో ఎలా ఇలా అనుమతులు వచ్చాయి? ఎవరు చూసి సంతకం చేశారు? ఏ బేస్‌పై పర్మిషన్ ఇచ్చారు? అన్న ప్రశ్నలకు ఇప్పటివరకు సమాధానం రాకపోవడం మరింత అనుమానాస్పదంగా మారుతోంది. రేపు రైల్వే శాఖ ప్లాట్లపై ఆంక్షలు విధిస్తే, నిర్మాణాలపై అభ్యంతరాలు లేవనెత్తితే, అన్ని ఇబ్బందులు చివరికి కొనుగోలుదారుల మీదే పడతాయేమోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పైగా వచ్చిన ఫిర్యాదులపై కొందరు అధికారులు కళ్లుమూసుకుని కూర్చోవడం, లేఅవుట్ అక్రమాలపై తనిఖీలు ఆలస్యం కావడం ప్రజల్లో అసహనాన్ని పెంచుతోంది. "చట్టం అందరికీ ఒకటే అయితే, ఈ లేఅవుట్లకు మాత్రం ప్రత్యేక సౌకర్యం ఎందుకు?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. డిటిసిపి పేరుతో ప్రజల విశ్వాసాన్ని వాడుకుని లాభాలు దండుకునే ఈ వ్యవస్థను అరికట్టాలంటే, కఠిన చర్యలు తప్ప వేరే మార్గం లేదని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. జడ్చర్ల నియోజకవర్గ ప్రజల డిమాండ్ స్పష్టం ౧ ఇప్పటికైనా ఉన్నతాధికారులు, స్థానిక ఎమ్మెల్యే తక్షణమే రంగంలోకి దిగాలి, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన వెంచర్లపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి, అమాయక కొనుగోలుదారుల హక్కులను రక్షించాలి. డిటిసిపి లేఅవుట్ పేరుతో జరిగే ఈ మోసాలకు ఇక ముగింపు పలకాలని, నిజం బహిర్గతం అయ్యే వరకూ పోరాటం ఆగదని వారు హెచ్చరిస్తున్నారు.



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి

పట్టణ కేంద్రంలోని చుక్కాయిపల్లి కాలనీ చర్చిలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మరియు టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రైస్తవ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.చర్చిలో కేక్ కట్ చేసి ప్రార్థన కార్యక్రమంలో పాల్గొని సమస్త ప్రజానికానికి ప్రేమలు పంచే ఏసుప్రభువు గొప్ప ప్రవక్త అని ఈ సందర్భంగా కొనియాడారు. బైబిల్ బుక్కు చదువుతూ ప్రజానీకానికి ప్రేమను పంచే ప్రభువే ఈ యేసయ్య కొల్లాపూర్ తాలూకా నియోజకవర్గం ప్రజలను పాడిపంటలతో రైతులను వ్యాపారస్తులను ఉద్యోగస్తులను భూమిపై ఉన్న జీవరాశులను అన్నింటిని ప్రేమించుము అన్న స్తోత్రము యేసయ్య సమాజంలో అందరినీ ప్రేమ అభిమానాలతో ప్రేమించు యేసయ్య మరియమ్మ వారసుడ యేసయ్య అందరిని ఆశీర్వదించు అని బైబిల్ పుస్తకాన్ని చూసి ప్రార్థనలు చేశారు.

# శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న న్యాయమూర్తి

**మల్దకల్ డిసెంబర్ 25(ప్రజా జ్యోతి డివిజన్):**
వనపర్తి ప్రిన్సిపల్ సబ్ కోర్టు జడ్జి కళా అర్చన గురువారం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమెకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పనికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి,స్వామి వారి శేష వస్త్రం చిత్రపటాన్ని బహుకరించారు.ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు,చంద్రశేఖర రావు,తదితరులు ఉన్నారు.

# కబడ్డీ క్రీడాకారులకు జెర్సీ,షూ కిట్టులను పంపిణీ చేసిన పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి





**మల్దకల్ డిసెంబర్ 25(ప్రజా జ్యోతి డివిజన్):**
గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో కబడ్డీ శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు జెర్సీ,షూ కిట్టు లను గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,క్రీడాకారులకు తన వంతు సాయం ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు.చిన్నతనంలో విద్యతో పాటు క్రీడా రంగంలో రాణించి మంచి నడవడికతో, పుట్టిన గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని శిరీష రాజశేఖర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కొడువాటి సాయమ్మను పరామర్శించిన ఖాజీపూర్ సర్పంచ్ సాయిలు



**మద్దూరు మండల ప్రతినిధి ప్రజాజ్యోతి డిసెంబర్25:**
నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామానికి చెందిన కొడువాటి సాయమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఖాజీపూర్ గ్రామ సర్పంచ్ సాయిలు ఆమెను నారాయణపేట జిల్లా బాలాజీ హాస్పిటల్ లో గురువారం రోజు పరామర్శించారు. ఈ సందర్భంగా సాయమ్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అవసరమైన వైద్య సహాయం అందించాలని వైద్యులకు మరియు కుటుంబ సభ్యులకు సూచించారు. గ్రామ ప్రజల ఆరోగ్యం తమ బాధ్యత అని పేర్కొంటూ, ఎల్లప్పుడూ గ్రామస్థులకు అండగా ఉంటామని సర్పంచ్ సాయిలు భరోసా ఇచ్చారు.



## ప్రజలు కట్టే టాక్సీ వల్ల పథకాలను ప్రభుత్వము నడుపుతున్నప్పుడు

# ప్రజా సంక్షేమ పథకాలకు పార్టీ పేర్లు ఎందుకు

### మంత్రుల ఎమ్మెల్యేల జీతభత్యాలు గవర్నమెంట్ కు ప్రజలు కట్టే టాక్సీ

**కొల్లాపూర్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి**

పట్టణ కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో భారతీయ జనతా పార్టీ నాయకులుతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ఒక కుటుంబం గురించి పదేపదే మాట్లాడడం సరికాదు ఎందుకంటే వచ్చిన ఆరు గ్యారెంటీలు ప్రజలకు అంది జాగ్రత్తలు మరిచిపోయి గత టిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలించిన కుటుంబం గురించి పదేపదే మీటింగ్ బహిరంగ సభలలో మాట్లాడడం సమయాన్ని పబ్బం కడుపుకోవడమే తప్ప కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఆలోచన చేయడం లేదని బిజెపి పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు తమటం సాయికృష్ణగౌడు.రాష్ట్రంలోని మహిళలు ఎంతో గొప్పగా జరుపుకునే బతుకమ్మ పండగ పండగకిచ్చే చీరలు ఇవ్వలేదు ఇందిరమ్మ చీరలు అని చెప్పి ఇందిరమ్మ చీరలు అని పేరు పెట్టి ప్రజలకు ఇస్తున్నారు అందులో గ్రామంలో ఒక నలుగురికి తప్ప మిగతా వారికి ఇవ్వలేని గ్రామాలలో గ్రామ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.ఇండ్లు రాజీవ్ గాంధీ ఇండ్లు రాహుల్ గాంధీ ఇండ్లు అని పేర్లు పెట్టుకుంటున్నారు కానీ తెలంగాణ పథకాలకు వీళ్ళ పేర్లకు ఏమి సంబంధం అని రాష్ట్ర ప్రభుత్వంపై డిమాండ్
తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు కట్టే టాక్సీ వల్ల పథకాలు నడుస్తున్నప్పుడు వీళ్ళ పేర్లు ఎందుకు ప్రజలు కట్టే టాక్సీలా వల్ల మంత్రులు గాని ఎమ్మెల్యేలు గానీ ముఖ్యమంత్రి గానీ జీతాలు తీసుకుంటున్నారు ప్రజలు కట్టే టాక్సీలను ఢిల్లీకి సూట్ కేసులో రూపకంలో మోస్తున్నారు.ఎమ్మెల్యేల ఇళ్ళ నుంచి మంత్రుల ఇళ్ల నుంచి ముఖ్యమంత్రి ఇల్లు నుంచి రాహుల్ గాంధీ ఇళ్ల నుంచి డబ్బులు ఇచ్చినప్పుడు పథకాలకు వాళ్ళ పేర్లు పెట్టుకోండి తెలంగాణ రాష్ట్ర ప్రజలు కట్టే





టాక్స్ ల నుంచి వచ్చే డబ్బులను వాడుకొని పథకాలకు వాళ్ళ పేర్లు పెట్టడం ఏంటి.కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒక వ్యక్తి పేరు మీద పథకాలు ఎక్కడ లేవు తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీలకు వచ్చే నిధులు అన్నీ కూడా బిజెపి పార్టీకేంద్రం నుంచి వచ్చే నిధులే ఎక్కడ కూడా మోడీ పేరు పెట్టడం లేదు ఈ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు గ్రామ పంచాయతీలకు రాష్ట్రం నుంచి ఏమన్నా నిధులు ఇస్తున్నారో చెప్పే దమ్ముందా అని డిమాండ్ చేయడం జరిగినది.కార్యక్రమంలో.బిజెపి పార్టీ యువమోర్చా అధ్యక్షులు భరత్ చంద్ర కొల్లాపూర్ మండల అధ్యక్షులు కేతురు నారాయణ కొల్లాపూర్ టౌన్ అధ్యక్షులు కాడం శ్రీనివాసులు పరమేష్ రమేష్ యాదవ్ కురుమూర్తి రమేష్ గౌడ్ బాలకృష్ణ రమేష్ నాయక్ రాము శేఖర్ తదితరులు పాల్గొనడం జరిగినది

## హెూటల్లోషార్ట్ సర్క్యూట్‌తో మంటలు

**-తప్పిన పెను ప్రమాదం**








**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):**
కరెంటు మీటర్ లో షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున చెలరేగి అగ్నిప్రమాదం చోటు చేసుకున్న సంఘటన గురువారం ఉదయం ఏడు గంటల ప్రాంతంలో మక్తల్ పట్టణంలో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో 167 జాతీయ రహదారికి పక్కన ఉన్న శ్రీ రాఘవేంద్ర హెూటల్లో విద్యుత్ మీటర్ లో షార్ట్ సర్క్యూట్ కావడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఎలాంటి ప్రాణా నష్టం జరగలేదు
హెూటల్లో తినుబండారాల కోసం ఉపయోగించే పెద్ద పెద్ద గ్రైండర్లు వల్ల వైర్లు వేడెక్కడంతో షార్ట్ సర్క్యూట్ రావడంతో మంటలు చెలిరేగి అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నట్లు సమాచారం అయితే అదే సమయంలో అటుగా వెళు తున్న కొందరు అయ్యప్ప స్వాములు కరెంట్ మీటర్లు జలరేగుతున్న మంటలను చూసి విద్యుత్ శాఖ వారికి సమాచారం ఇవ్వడంతో కరెంటు నిలిపివేయడం వల్ల పెను ప్రమాదం తప్పింది.
రోజు వందలమంది టిఫిన్ చేసేందుకు వస్తూ ఉంటారు కానీ అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో హెూటల్లో ఎవరూ లేకపోవడం వల్ల ఎలాంటి ప్రాణా నష్టం జరగలేదు. షార్ట్ సర్క్యూట్ జరిగిందన్న సమాచారం తెలిసిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి కరెంటును ఎంపి వేయడంతో హెూటల్లో ఎలాంటి నష్టం జరగలేదు.

# భక్తిశ్రద్ధలతో బంగారు మాశమ్మ మొదటి వార్షికోత్సవం

### -బంగారు మైసమ్మకు ప్రత్యేక పూజలు చేసిన జగ్గారి విజయలక్ష్మి, సుధాకర్ రెడ్డి

**చిన్నంబావి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామం విద్యుద్దీపాల కాంతులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గ్రామదేవతగా,ముఖ్యంగా పశుసంపదను కాపాడే తల్లిగా భక్తుల విశ్వాసం పొందిన శ్రీశ్రీ బంగారు మైసమ్మ (మశమ్మ) తల్లి దేవాలయం తొలి వార్షిక మహెూత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి కటాక్షంతో గ్రామమంతా మంగళ వాతావరణం నెలకొంది.కీ.శే. జగ్గారి సీతమ్మ, కీ.శే. జగ్గారి వెంకట్ రెడ్డి దంపతుల పవిత్ర జ్ఞాపకార్థం, వారి ఆశయాల సాధనగా కుమారుడు, ఆలయ దాత (రిటైర్డ్ పీటీ) జగ్గారి సుధాకర్ రెడ్డి,విజయలక్ష్మి తల్లిదండ్రుల పేరుతో ఈ దేవాలయాన్ని నిర్మించారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ,
"దేవాలయ నిర్మాణం మహాపుణ్య కార్యం. బంగారు మైసమ్మ తల్లి కృపతో ఈ సేవ చేయగలిగినందుకు అపారమైన ఆనందం, ఆధ్యాత్మిక సంతృప్తి కలిగింది" అని తెలిపారు.గురువారం రోజున వేద పండితులు శ్రీ,శ్రీ కుమారస్వామి (కర్నూలు జిల్లా) అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,హెూమాలు, ఆర్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి దర్శనంతో పులకించిపోయారు.
పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయగా,అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా జరిగింది. అదేవిధంగా గ్రామ మహిళలకు అమ్మవారి కుంకుమ, పసుపు, గాజులు, కుంకుమ ఆభరణాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ,"బంగారు మైసమ్మ తల్లి కటాక్షంతో గ్రామంలో శాంతి, సుఖసంతోషాలు వెల్లివిరియాలి. ముఖ్యంగా రైతులపై అమ్మవారి ప్రత్యేక కృప ఉండి పాడి పంటలు బాగా పండాలి, గ్రామం సుభిక్షంగా ఉండాలి" అని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. శ్రీ బంగారు





మైసమ్మ దేవాలయంలో గురువారం పురస్కరించుకొని భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవతకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే బంగారు మైసమ్మ సన్నిధిలో త్వరలోనే జమ్ములమ్మ గుడి నూతన నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు సుధాకర్ రెడ్డి తెలిపారు. తొలి వార్షిక మహెూత్సవం (మొదటి హర్షిక) భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక ఉత్సాహంతో ఘనంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జగ్గారి విజయలక్ష్మి, సుధాకర్ రెడ్డి, కౌశిక్, కృష్ణకాంత్ రెడ్డి,బిజెపి నాయకులు జగ్గారి.శ్రీధర్ రెడ్డి భగవంత్ రెడ్డి, హుస్సేన్ రెడ్డి, హరికిషన్ రెడ్డి, జగ్గారి శ్రీకాంత్ రెడ్డి, హనుమంతరావు, వెంకటేశ్వర్ రావు, చుక్కారావు, రిటైర్డ్ టీచర్ అప్పగారి నరసింహా రెడ్డి, కల్వరాల ప్రభాకర్ రెడ్డి,కొత్తకోట వనపర్తి జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి, మహబూబ్‌నగర్ కార్పొరేటర్ వినయ్ చంద్రశేఖర్,అడ్వకేట్ చంద్రశేఖర్, రిటైర్డ్ ఎమ్మార్వో అజయ్ కుమార్ రెడ్డితో పాటు మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అటల్ బిహారీ వాజ్పేయి 101 జయంతి వేడుకలు

### బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కేతువు నారాయణ

**కొల్లాపూర్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి**

పట్టణ కేంద్రంలో ఎన్టీఆర్ చివరస్త దగ్గర భారతీయ జనతా పార్టీ నాయకులు అటల్ బీహార్ వాజ్ పై 101 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మంచి పాలనతోనే బలమైన దేశ నిర్మాణం సాధ్యం అనే ఆదర్శాన్ని చూపిన మహానేత అటల్ బిహారీ వాజ్పేయి జయంతి పురస్కరించుకొని మండల గవర్నమెంట్ హాస్పిటల్ లో పండ్లు పంపిణీ స్థానిక సర్పంచ్ ఎలక్షన్ లో గెలిచిన.ఉప సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన వారికి కొల్లాపూర్ బిజెపి మండల అధ్యక్షులు కేతుని నారాయణ ఆధ్వర్యంలో సన్మానం.పెంట్లవల్లి ఉప సర్పంచ్ భరత్ చంద్ర, సింగోటం ఉపసర్పంచ్ సాయి కృష్ణ గౌడ్, ఎన్మన్ బెట్ల ఉప సర్పంచ్ నేనావత్ రమేష్ నాయక్ శాలువలతో సత్కరించారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మండల, జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.





## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



జడ్చర్ల, డిసెంబర్ 25, ప్రజా జ్యోతి :-మండలంలోని అన్నిగ్రామాల్లో క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవులు గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పండుగను పురస్కరించుకొని బుధవారం రాత్రి నుండే అన్ని చర్చీలను విద్యుత్ దీపాలతో అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. బీఆర్ఎస్ సీనియర్ నేతలు నారాయణ గౌడ్, మురళీధర్ గౌడ్,యువజన ఉపాధ్యక్షుడు గడ్డం ప్రేం కుమార్ లతో పాటు మద్దిగట్ల గ్రామ సర్పంచ్ సురేష్ లు చర్చిలకు వెళ్లి కేక్ కట్‌చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# దండోరా సినిమా ద్వారా సమాజానికి అద్భుతం మైన సందేశాన్ని ఇచ్చారు

**కొల్లాపూర్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి**

తెలంగాణలో వచ్చిన సినిమాల కేల్ల ఇలాంటి సినిమాలు రావడం అరుదు ఇలాంటి అద్భుతమైన దండోరా సినిమా ప్రతి మనిషి చూడవలసిన అవసరం ఉంది. కొల్లాపూర్ వెంకటేశ్వర థియేటర్ లో సినిమా ను నాతో పాటు తెలంగాణ దళిత దండు తాలూకా అధ్యక్షులు మల్లెల వెంకటస్వామి కలిసి సినిమా చూస్తున్నంత సేపు కళ్ళ ముందు జరుగుతున్నటువంటి సంఘటనలు గుర్తుకొస్తాయి కులం ఈ సమాజంలో ఎంత భయంకరంగా మనుషుల్ని చంపేస్తుంది మనుషులకు అర్థమయ్యేటట్టు చూపించడం జరిగింది సమాజంలో అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచన విధానాన్ని చదువు దారనే కొనసాగిస్తే సమాజంలో మార్పు వస్తుంది మనిషి ఎదుగుదలకు దోహదపడుతుంది అని చూపెట్టడం జరిగింది. వ్యవస్థలో మార్పు వచ్చిన కులం లో మార్పు కోరుకోవడం లేదు అది సినిమాలో కళ్ళ కట్టినట్టు చూపించడం జరిగింది అదేవిధంగా మనిషికి రెండు మార్గాలు చూపించాడు మొదటిది చదువు రెండవది రాజకీయం వ్యవస్థలో పరివర్తన రావాలని దండోరా సినిమా ఎంతో కొంత మార్పు తీసుకొస్తుందని ఆశిస్తున్నాను. అదేవిధంగా ఈ సినిమాను మేధావులు అన్ని సామాజిక కుల సంఘాల నాయకులు యువకులు మనుషులు అందరూ చూడాలని




ఇలాంటి సినిమాను ఆదరించడం ద్వారా సమాజంలో ఉన్నటువంటి రుగ్మతల్ని తరిమి వేయడానికి ఒక ప్రయత్నం చేసిన వాళ్ళం అవుతాం

చివరికి మనిషికి సినిమాల్లో ఒకే స్మశాన వాటిక ఉండాలని సందేశం ఇవ్వడం జరిగింది మనుషులు చనిపోతే తర్వాత అందించే సమానమైన హక్కు ఉండాలని గొప్ప సందేశం సినిమా ద్వారా ఇవ్వడం జరిగింది కావున మరొకసారి చెప్తున్నా సమాజంలో కులం గజ్జి నీ ఈ సినిమా ద్వారా ప్రత్యేక చూపించడం జరిగింది సినిమా ప్రేక్షకులు వివిధ వ్యవస్థలో మార్పు కోరుకునేవారు ప్రతి ఒక్కరు సినిమా చూస్తారని ఆశిస్తున్నాను.

# నర్వలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించిన క్రైస్తవులు



**నర్వ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని ఎంబి హార్మోన్ చర్చి లో గురువారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు, ఈ వేడుకల్లో పాల్గొన్న నర్వ గ్రామ సర్పంచ్ రిలేటివ్ హనుమంత్ రెడ్డి తో పాటు వార్డు సభ్యులను, పాస్టర్ లేవా ఏసు కుమార్, క్రైస్తవ మత పెద్దలు ప్రజాప్రతినిధులను జాలవాలతో సన్మానించి వారి పాలన హ్యాపీగా కొనసాగాలని ఆశీర్వదించారు ముఖ్య అతిథిగా పాల్గొన వారు నర్వ గ్రామసర్పంచ్ హన్మంతు రెడ్డి. మరియు వార్డు సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు దండు అయ్యప్ప కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శరణ్,మాజీ సర్పంచ్ సంధ్య అజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ దండు వినావతీ శంకర్, వావిళ్ళ నరేందర్ రెడ్డి,అడ్వకేట్ బండారు శ్రీనివాస్ సంఘ పెద్దలు దావీదు, సామెలు, చర్చ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### -ప్రత్యేక పాటలతో అలరించిన యువత
### -క్రైస్థవులకు అండగా ఉంటాం
### -ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి





**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 25 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్.బి చర్చితోపాటు జిల్లా పరిధిలోని వివిధ గ్రామాలలో క్రిస్మస్వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్.బి చర్చిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా ఉ: 9:00 గంటల మ: 12 గంటలవరకు ప్రార్థనలు,ప్రత్యేక కార్యక్రమాలునిర్వహించారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా చర్చీలు విద్యుత్ దీపాలతో,అలంకరణలతోశోభిల్లుతుండగా,భక్తులు అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు చేశారు.శాంతికి,ప్రేమకు,ప్రరీక అయినఏసుక్రీస్తు జననాన్ని పురస్కరించుకొని ఇళ్లలోఅలంకరణలు,కరోల్స్,బహుమతి మార్పిడితోసందడి నెలకొంది.జిల్లా కేంద్రంలోని ఎమ్.బిచర్చిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలోకర్నూలు ప్రాంతానికి చెందిన “రెవరెండ్ మోజెస్”క్రిస్టమస్ వాక్యోపదేశం చేస్తూ ప్రభువైన యేసుక్రీస్తు జననం మానవజాతికి శాశ్వతమైన ఆశనుఅందించిందని,దేవుడు ఆత్మ స్వరూపి,త్రియేక దేవుడు,మానవాళికి



మధ్యవర్తి యేసుక్రీస్తు అని వివరించారు.కార్యక్రమంలో యువత ప్రత్యేక పాటల కార్యక్రమం చూపరులను ఆకట్టుకుంది.

**క్రైస్తవులకు అండగా ఉంటా:**
**-ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి**

ఎమ్.బి.చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ క్రైస్తవులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని,అందరిపై దేవుని కృప ఉండాలని,శాంతి సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం క్రిస్టమస్ కేక్ కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో చైర్మన్ సంపత్ కుమార్ సెక్రటరీ విజయకుమార్, కార్యవర్గ సభ్యుల పాల్గొన్నారు. నాగర్ కర్నూల్డి.ఎస్.పి బుర్రి శ్రీనివాస్ క్రిస్మస్ శుభాకాంక్షలుతెలిపారు.

# దేశాభివృద్ధి పథంలో వాజపేయి స్ఫూర్తి అపరిమితం



**జడ్చర్ల, డిసెంబర్ 25, ప్రజా జ్యోతి**

జడ్చర్ల పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో దేశ మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజపేయి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ వాజపేయి గారు దేశ నిర్మాణంలో పోషించిన పాత్రను స్మరించుకున్నారు. ముఖ్యంగా ఆయన నాయకత్వంలో పాకిస్తాన్‌తో జరిగిన కార్గిల్ యుద్ధంలో భారత్ విజయం సాధించడంలో కీలక పాత్ర వహించారని పేర్కొన్నారు.రెండు స్థానాల నుండి ప్రారంభమైన భారతీయ జనతా పార్టీని దేశవ్యాప్తంగా బలమైన రాజకీయ శక్తిగా నిలబెట్టడంలో వాజపేయి కృషి అపూర్వమని భావ వ్యక్తం చేశారు. ఆయన ఆలోచనలు, సేవలు రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని నేతలు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బుక్క నవీన్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకట్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు పిట్టల నరేష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మోహన్ నాయక్, గౌరీశంకర్, శివా రెడ్డి, గొల్లపల్లి నవీన్, ఈశ్వర్, కుమార్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవ-సోదరభావానికి ప్రతీకగా క్రిస్మస్ వేడుకలు

**సీజే బెనహర్ నివాసంలో ఘనంగా నిర్వహణ**

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, టీజీఎంఎఫ్సీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణ**

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 25 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ కాలనీలోని ఆయన నివాసంలో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బెనహర్ కుటుంబ సభ్యులతో కలిసి క్రిస్మస్ కేక్‌ను కట్ చేసిన నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, క్షమ, సేవ, సోదరభావాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మత భేదాలను దాటి పండుగలను కలసికట్టుగా జరుపుకోవడం సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తుందని అన్నారు.

పాస్టర్ ఏసుపాదం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బెక్కరి అనిత, జహీర్ అఖ్తర్, ఏపీ మిథున్ రెడ్డి, సిరాజ్ ఖాద్రీ, మధుసూదన్ రెడ్డి, శేఖర్ నాయక్, సీబీ శ్రీపూజిత, బి. సన్నీ రాజ్, కవిత, శోభన్, గ్రేస్, ఆనంద్, రామకృష్ణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆనందోత్సహాలతో క్రిస్మస్ సంబరాలు

**కృష్ణ డిసెంబర్ 25/( ప్రజాజ్యోతి)**

కృష్ణమండలం గుడెబల్లూర్ గ్రామ శివారులో చెక్ పోస్ట్ మారుతి నగర్ ఏసుక్రీస్తు ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలు సంబరాలు పాస్టర్ ఏసుక్రీస్తు సహవాస సంఘం కాపరి ఎమ్ జాన్సన్ పాస్టర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి ,ఈ వేడుకలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం ఎమ్ జాన్సన్ పాస్టర్ మాట్లాడుతూ దాదాపు 2025 సంవత్సరంల క్రితం సర్వోన్నతుడైన దేవుడు మానవరూపిగా, ఈ భూలోకంలో జన్మించడం జరిగింది అని అన్నారు, అందుకొరకు ఈ క్రిస్మస్ను ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ ఇది, క్రైస్తవులకు ఈ పండుగను ఎంతో పవిత్రంగా భావిస్తారు, ఘనంగా అధిక సంఖ్యలో హాజరై జరుపుకుంటారు, ఏసుక్రీస్తు ఈ లోకంలో నశించిపోవుతున్న మానవుల కొరకు వచ్చాడు, అని పాస్టర్ ఏసుక్రీస్తు సహవాస సంఘ 1కాపరి పాస్టర్ ఎమ్ జాన్సన్ తెలియపరిచారు.





# పెద్ద దగడ సర్పంచ్ ఉడుతల భాస్కర్ సొంత ఖర్చుతో అభివృద్ధి పనులు

**-గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకుసాగుతున్న సర్పంచ్**
**-సొంత ఖర్చుతో రహదారి పక్కన ఉన్న కంపచెట్లను తొలగింపు. గ్రామస్తుల ప్రశంశలు**




**చిన్నంబావి డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద దగడ గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసిన మూడవ రోజుకే, గ్రామ సర్పంచ్ ఉడుతల భాస్కర్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేస్తూ గ్రామ అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఇటీవల సర్పంచ్‌గా ఎన్నికైన ఉడుతల భాస్కర్ బాధ్యతలు స్వీకరించిన వెంటనే గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తూ, తన సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం విశేషం.

గ్రామంలోని బస్సు స్టాండ్ నుంచి గూడెం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా కంపచెట్లు అధికంగా పెరిగిపోవడంతో బాటసారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ ఉడుతల భాస్కర్ తన సొంత ఖర్చుతో జెసిబి ఏర్పాటు చేసి, రహదారి పక్కన ఉన్న కంపచెట్లను తొలగించారు.

అలాగే గ్రామంలోని విధులు, పురవీధుల గుండా పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలంటూ గ్రామపంచాయతీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఇకపై గ్రామంలో ఎక్కడైనా కంపచెట్లు పెరిగిన వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా గ్రామంలో సర్పంచ్ లేకపోవడంతో అనేక సమస్యలు పేరుకుపోయాయని, వాటన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి వారానికి ఒక సేవా కార్యక్రమం చేపట్టి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ తన చేసిన అభివృద్ధి పనులకు గ్రామస్తులు వార్డు ప్రజలు ప్రశంశల వర్షం కురిపించారు ముమ్మ%శీ%దు మరినీ అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు

# చిన్నంబావి రత్నగిరి కాలనీలో క్రిస్మస్ వేడుకలు

**-క్రైస్తవ సోదరులతో క్రిస్మస్ వేడుకల్లో సర్పంచ్ దివ్యశ్రీ**



**చిన్నంబావి డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలో క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు చిన్నంబావి మండల సర్పంచ్ దివ్యశ్రీ, మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని రత్నగిరి కాలనీలో ఉన్న క్రీస్తు సంఘం చర్చిలో సర్పంచ్ దివ్యశ్రీ కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.అనంతరం పిల్లలకు, పెద్దలకు కేక్ పంచుతూ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన దివ్యశ్రీ గారు క్రైస్తవ సోదర సోదరీమణులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమం అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్, యాకూబ్, శేఖర్, సంసోన్, వెంకటస్వామి, ఇసాక్, నరసింహతో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# జమ్మన్న మృతిపై వదంతులు తగవు



**గద్వాల (ప్రజాజ్యోతి):**

జోగులాంబ గద్వాల జిల్లా:జిల్లాలోని మానవపాడు మండలం, కలుకుంట్ల గ్రామం రైతు వేదిక వద్ద బుధవారం మధ్యాహ్నం ఉండవల్లి మండలం బొంకూరు గ్రామానికి చెందిన రైతు జమ్మన్న వృద్ధాప్య, రక్తపోటు కారణంగా అకస్మాత్తుగా గుండెపోటుతో మృతిచెందితే దీనిపై పలు వదంతులను వ్యాపింపచేయడం తగదని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని మీడియాల్లో రైతు మృతిపై వచ్చిన వార్తలపై కలెక్టర్ స్పందిస్తూ జమ్మన్న పండించిన 23 క్వింటాళ్లతో పాటు ఆయన బంధువు రఘు 120 క్వింటాళ్ల మొక్కజొన్నను తీసుకొని ఈ నెల 20న మానవపాడు మండలం కలుకుంట్ల గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి అతని బంధువు రఘు తీసుకువచ్చారన్నారు. మొక్కజొన్న తేమ శాతం ఎక్కువగా ఉండడంతో కేంద్రం సమీపంలోనే ఎండబెట్టడం జరిగిందన్నారు. మొక్కజొన్న తేమ 14 శాతం ఉన్నప్పుడు ఈనెల 23న కేంద్రం ఇన్చార్జి కొనుగోలు చేశారన్నారు. కొనుగోలు తర్వాత మొక్కజొన్న ధర చెల్లింపు కోసం బయోమెట్రిక్ లో వేలిముద్ర వివరాలు ఇవ్వాలని కేంద్రం నిర్వాహకులు రఘుకు తెలియజేశారన్నారు. దాంతో రఘు ఈనెల 24న బొంకూరు గ్రామం నుంచి జమ్మన్నను వెంటబెట్టుకొని కలుకుంట్ల గ్రామానికి మధ్యాహ్నం చేరుకున్నారన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద జమ్మన్న ఒక గంట సేపు మాత్రమే ఉండడం జరిగిందని, కానీ మీడియాలో జమ్మన్న నాలుగు రోజులుగా కొనుగోలు కేంద్రం వద్ద వేచి ఉండాల్సి వచ్చిందనే వార్తల్లో వాస్తవం లేదన్నారు. బుధవారం బొంకూరు నుంచి కలుకుంట్ల రైతు వేదిక వద్దకు రాగానే జమ్మన్నకు అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చి గుండెపోటు రావడంతో మృతి చెందడం జరిగిందన్నారు. వెంటనే మృతుడి బంధువులు అంబులెన్స్ పిలిపించి జమ్మన్న మృతదేహాన్ని అక్కడి నుంచి తరలించారన్నారు. జమ్మన్నకు రక్తపోటు ఉండడంతో కొంతకాలంగా చికిత్స తీసుకుంటూ మందులు వాడుతున్నట్లు తెలిసిందని కలెక్టర్ తెలిపారు. జమ్మన్న మృతిపై పలు మీడియాలో వచ్చిన సమాచారం సరైనది కాదని పేర్కొన్నారు.

## గాయాల పాలైన విద్యార్థులను పరామర్శించిన కలెక్టర్

**మహబూబ్ నగర్, (ప్రజాజ్యోతి):**

బాలానగర్ మండలం కేతి రెడ్డి పల్లి పెట్రోల్ పంపు వద్దద్ద జరిగిన బస్సు బోల్తా పడిన ప్రమాదంలో గాయాల పాలైన షాద్ నగర్ బుగ్గా రెడ్డి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విద్యార్థులను మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి గురువారం పరామర్శించి విద్యార్థులతో మాట్లాడారు.వైద్యులతో మాట్లాడి వారికి చికిత్స అందించాలని కోరారు.మహబూబ్ నగర్అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్, ఆర్డీవో నవీన్,ఆర్.టి.ఓ రఘు లు దగ్గరుండి పర్యవేక్షించారు.విద్యార్థినిలకు షాద్ నగర్ పట్టణంలో గల బుగ్గారెడ్డి ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స అందించి వారికి భోజనం చేయించి పండ్లు అందించి వారి స్వస్థలాలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించి వారిని పంపించడం జరిగింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని డాక్టర్లతో నిర్ధారించుకున్న తర్వాత వారిని వారి స్వస్థలాలకు పంపించినట్లు రెవెన్యూ అదరపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు.ఆర్.టి.ఓ రఘు వారికి వాహనం ఏర్పాటు చేసి పంపించారుబాలానగర్ మండలం లోనిమండలంలోని పెద్దాయపల్లి చౌరస్తా వద్ద సర్ఫ్ కంపెనీ సమీపంలో శుక్రవారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో స్కూల్ బస్సు ప్రమాదానికి గురైంది. నారాయణపేట జిల్లా మరికల్ గ్రామానికి చెందిన మణికంత ప్రైవేటు కళాశాల విద్యార్థులు, అదే గ్రామానికి చెందిన రిషి హై స్కూల్ బస్సులో హైదరాబాద్‌లోని జలవిహార్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# క్రిస్మస్ వేడుకల్లో కుడికిల్ల సర్పంచ్ జూపల్లి రఘుపతి రావు



**కొల్లాపూర్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి**

కుడికిల గ్రామం చర్చి భవనం క్రిస్మస్ యేసయ్య పుట్టినరోజు వేడుకల్లో గ్రామ ప్రజలు ప్రత్యేక ప్రార్థనలు అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసిన కుడికిల సర్పంచ్ జూపల్లి రఘుపతిరావు క్రీస్తు జననం ప్రపంచ మనుగడను క్రీస్తు పూర్వ%శీ% క్రీస్తు శకం గా మార్చివేసింది ప్రేమకు శాంతికి ప్రతీకగా యావత్ ప్రపంచం ఎంతో సంతోషంగా జరుపునుకునే పండుగ గా నిలిచింది కుడికిల్ల గ్రామ ప్రజలకు క్రిస్టియన్స్ సోదరులకు శుభాకాంక్షలు. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం క్రైస్తవ సమాజానికి అండగా ఉంటుందని ప్రార్థన మందిరాలకు గతం కన్న ఎక్కువ నిధులు మంజూరు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రైస్తవుల పట్ల తన ప్రేమను చాటుకున్నారు అనితెలియజేశారు.అనంతకుడికిల్ల సర్పంచ్ జూపల్లి రఘుపతి రావుకి క్రిస్టియన్స్ సోదరులు ప్రజలు శాలువా కప్పి అభినందనలు తెలిపారు వారితోపాటు గ్రామ మహిళలు మత పెద్దలు తదితరులు ఉన్నారు.

# గ్రామాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 25:**

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గ గ్రామాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా 2000 సంవత్సరం క్రితంలో ప్రభువైన ఏసుక్రీస్తు ఈ భూమి మీద జన్మించడంతో కులం, మత భేదం లేకుండా ప్రభువైన ఏసుక్రీస్తును ఆరాధిస్తూ ఉన్నారు. ఏసుక్రీస్తు ఈ భూమ్మీద ఉన్నన్ని రోజులు తెలిపినటువంటి మంచి మాటలను బోధించినటువంటి మాటలు ఏమిటి అంటే ఈ భూమ్మీద ప్రతి మనిషి నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించాలి, నువ్వు ఎప్పుడైతే తగ్గించబడతావో అప్పుడుహెచ్చింపబడుతావు.మీ పాపములను విడిచిపెట్టినప్పుడే నీ బ్రతుకు మారుతుంది. దీన్నత్వం కలిగి జీవించాలి నశించిపోతున్న మనుషుల కొరకు ఏసుక్రీస్తు లోకంలో పుట్టారు మార్గమును, సత్యమును,జీవమును, నేనే అని ఇలాంటివి ఎన్నో విశేషాలు దేవుడు ఈ భూమి మీద ఉన్నప్పుడు ప్రజల మధ్య తెలపడం జరిగింది ఆ విశేషాలే ప్రతి సంఘంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 25వ తారీఖున పాస్టర్ ద్వారా ఇలాంటి మాటలు చెప్పడం జరుగుతుంది.



